గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ పి. నవీన్ రావు

రిట్ పిటిషన్ నెం. 22462/2018

ఉత్తర్వు:

మొదట పిటిషనరు ఎన్.ఎమ్.ఆర్. గా బెల్లంపల్లి గ్రామ పంచయతీలో 01-06-1984 లో నియమితుడై నాడు. ఇతర ఎన్.ఎమ్.ఆర్.లతో పాటుగా,పిటిషనరు, 21-01-1987 జి.ఓ.ఎమ్.ఎస్. నెంబరు.48 ద్వారా, గ్రామ పంచాయితీ నుండి తరగతి-II పురపాలక సంఘము వరకు స్థాయి పెంపు వరకు, బెల్లంపల్లి పురపాలక సంఘంలో పిటిషనరు కొనసాగెను.తేదీ. 08-01-1990 ఉత్తర్వులు ద్వారా పిటిషనరును మరియు ఇతరులను క్రమబద్ధీకరించిన వేతనము నిర్ణయించబడినది, ఆ తదుపరి, తేది.15-12-1991 జి.ఓ.ఎమ్.ఎస్.నెం.1320 వలన బిల్ కలెక్టరుగ అతనిని తీసుకొన్నారు. పిటిషనరు ఎస్.సి. తెగకు చెందిన వాడు మరియు 10వతరగతి ఉత్తీర్ణుడైనాడు. మొదటి ప్రతివాది 02-07-2009న ఆయనను జూనియర్ అసిస్టెంటుగా పదోన్నతి కల్పించినారు. కానీ, మూడు సంవత్సరములలోపు ఇంటర్మీడియట్ పరీక్ష ఉత్తీర్ణుడు కాలేదను కారణముపై, తేది.28-03-2013 నాటి ఉత్తర్వుల ద్వారా బిల్ కలెక్టరు ఉద్యోగ పదవి నుండి క్రింది స్థాయికి తగ్గించబడినాడు.దీనినే ఆంధ్రప్రదేశ్ అడ్మిని స్ట్రేటివ్ ట్రిబ్యునల్ (ఏపిఎటి)లో పిటిషనరు ఓ.ఏ.నెం.2827/2013లో సవాలు చేసెనుతేది.23.-04-2013 నాటి ఉత్తర్వు ద్వారా, ట్రిబ్యునల్ స్థాయి తగ్గింపును తాత్కాలిక నిలుపుదల చెసెను.సీనియర్ అసిస్టెంటుగా పదోన్నతి మంజూరు చేయాలని అభ్యర్ధించుచూ ,పిటిషనరు ఓ.ఎ.నెం.5408/2013ను కూడా దాఖలు చెసెను. 2013, మే నెలలో పిటిషనరు కూడా బి.ఏ. డిగ్రీని ఓపెన్ యూనివర్సిటీ నుండి పూర్తి చెసెను.తన లేఖ ద్వారా తేది.10-02-2006న మొదటి ప్రతివాది పిటిషనర్ ను జూనియర్ అసిస్టెంటుగా కొనసాగించమని

మూడవ ప్రతివాదిని ఆదేశించెను.ఏపి. ఎడ్మినిస్ట్రేవ్ ట్రిబ్యునల్ రద్దు కాబడిన దృష్ట్యా పిటిషనరు వేసిన ఓ.ఏ.లు (హోదా తగ్గింపు ఉత్తర్వు, మరియు సీనియర్ అసిస్టెంటు ఉద్యోగపదోన్నతి కొరకు తనను పరిశీలించవలెనని ఆదేశమును కోరుతూ) హైకోర్టుకు బదిలీ చేయబడినది.

1. దరఖాస్తుదారు పదవీ విరమణకు తనకు ఒక సంవత్సరం మాత్రమే సర్వీసు ఉన్నదనియు , తనకు చెల్లించాల్సిన ఇంక్రిమెంట్స్ విడుదల చేయాలని మరియు వేతన సవరణ స్కేళ్లను నిర్ణయించాలని అభ్యర్థిస్తూ 22.05.2018 న పిటిషనర్ మొదటి ప్రతివాదికి ఒక వినతి పత్రము సమర్పించేను. దానిని, మూడవ ప్రతివాది మొదటి ప్రతివాదికి 23-05-2018న పంపెను, కానీ నేటి వరకు ఎటువంటి చర్యలు తీసుకొనలేదు.అందువలన, సంవత్సరిక ఇంక్రిమెంట్లు విడుదల కొరకు మరియు పిటిషనరుకు రావాల్సియున్న సవరించిన వేతన స్కేలు కొరకు, తన నివేదికను పరిగణించి మొదటి ప్రతివాదిని ఆదేశించాలని, పిటిషనరు ఈ రిట్ పిటిషన్ను వేసెను.

2. విద్యావంతులైన పిటిషనర్ న్యాయవాది మరియు ప్రతివాది తరపు సహాయ ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినడమైనది.

3. పిటిషనర్ తరపు న్యాయవాది ప్రకారం, పిటిషనర్ ఎటువంటి కళంకం లేకుండా జూనియర్ అసిస్టెంట్ గా నిరంతరం పనిచేస్తున్నారు.ఏ ఉద్యోగైనా, 12 నెలల కాలం సర్వీసు పూర్తి చేసియున్నట్లయితే, సంవత్సరిక ఇంక్రిమెంటుకు అర్హుడు.సంవత్సరిక ఇంక్రిమెంటు, కేవలం

శిక్షించుట వలన మాత్రమే తిరస్కరించవచ్చును. వేరు విధముగా కాదు.2010 నుంచి వార్షిక ఇంక్రిమెంట్ల నిరాకరణ నిరంకుశ అధికారాల వినియోగం, చట్టవ్యతిరేకము,మరియు రాజ్యాంగ విరుద్ధం.సవరించిన వేతన స్కేలు అందుబాటులోకి వచ్చింది కానీ, సవరించిన వేతన స్కేలు అమలు చేయకపోవుట వలన పిటిషనరుకు పడరాని ఇబ్బందులు కష్టాలు కలుగ చేసివది, అని ఆయన ఇంకనూ పేర్కొనెను.అందువలన, సంవత్సర ఇంక్రిమెంట్లు విడుదల చేయాలని మరియు సవరించబడిన వేతన స్కేలు నిర్ణయించాలని ఆదేశము జారీ చేయవలెనని ఆయన పేర్కొనును.

4. బిల్లు కలెక్టర్ కు జూనియర్ అసిస్టెంట్ పదవి ని రద్దు చేయాలన్నఉత్తర్వు ను 28.3.2013 నాటి ఒ. ఎ. నెం. 2827/ 2013 లో ఏ పి ఏ టి ముందు సవాలు చేయడంలో ఎలాంటి వివాదం లేదు.23.04.2013 నాటి ఉత్తర్వుల ప్రకారం, ఏపీఏటీ పదవి స్థాయి ఉత్తర్వును నిలిపివేసింది.పదవి తగ్గింపు ఉత్తర్వు నిలుపుదల చేయుట వలన, పిటిషనరు జూనియర్ అసిస్టెంటుగా కొనసాగెను. ఇలా ఉండగా, సీనియర్ అసిస్టెంటుగా పద్యోన్నతి అనుమతించాలని ప్రతివాదులను ఆదేశించాలని పిటిషనరు ఒ.ఎ.నెం.5408/2013 ను దాఖలు చేసెను.ఈ మధ్య కాలంలో ఏపిఎటి రద్దు చేయబడినది.ఆ క్రమములో, ఒ.ఎ.నెం.2827/2013 మరియుఒ.ఎ.నెం. 5408/2013లు ఈ కోర్టుకు బదిలీచేయబడినవి. డబ్ల్యు.పి (టి.ఆర్) నెంబరు.464/2017 మరియు డబ్ల్యు.సి. (టి.ఆర్.) నెంబరు.746/2017లుగా తిరిగి నంబరు ఇవ్వబడినవి, మరియు పరిశీలన కొరకు ఈ కోర్టులో ఉన్నవి.ప్రస్తుతం, పిటిషనరు 01-08-2010 నుండి రావాల్సిన సంవత్సరిక ఇంక్రిమెంట్లు

విడుదలను మరియు కాలానుగుణముగా సవరించబడిన వేతన స్కేళ్లు అమలును పిటిషనరు కోరుతున్నారు. విద్యావంతుడైన న్యాయవాది ప్రకారము, ఈ ప్రయోజనముల అమలు కోరుతూ పిటిషనరు వినతి పత్రమును నివేదించేను. చర్యా లోపమును ఆరోపించుచూ, ఈ రిట్ పిటిషను దాఖలైనది.

5. ఏ పి ఏ టి యొక్క మధ్యంతర ఉత్తర్వు వలన పిటిషనర్ జూనియర్ అసిస్టెంట్ గా కొనసాగుతున్నాడు.డబ్ల్యుపి (టిఆర్) నెం. 464/2017 పెండింగ్లో ఉన్న సమయంలో పిటిషనరు చెల్లదగినట్లుగానే పదవి స్థాయి నుండి తగ్గించబడినడా మరియు చట్టవిరుద్ధంగా పదోన్నతి నిరాకరించారా అనేది పెండింగ్ లో ఉన్న రిట్ పిటిషన్లలో పరిశీలించవలసిన విషయాలు.

6. ఈ రిట్ పిటిషన్లో చేసిన క్లెయిమ్ 2017 యొక్క డబ్ల్యు. పి. (టి. ఆర్.) 464 లో పెండింగ్లో ఉన్న ప్రత్యామ్నాయంపై అతని ఫిర్యాదులో నుండి బయటపడుతుంది.

7. పోస్టుల వారీగా వార్షిక ఇంక్రిమెంట్ల చెల్లింపు మారుతూ ఉంటుంది.

అదేవిధముగా , సవరించబడిన వేతన స్కేళ్ల నిర్ణయము కూడా ఉద్యోగి పనిచేస్తున్న పదవిపై ఆధారపడి యుండును. అందువలన, జూనియర్ అసిస్టెంటు ఉద్యోగము నిర్వహించుటకు అతని అర్హత, లేక అతని ఉద్యోగ స్థాయిని తగ్గించుటలో ప్రతివాదుల చర్య చెల్లునా అనునది, అతని సంవత్సరిక ఇంక్రిమెంట్లు మరియు సవరించబడిన వేతన స్కేళ్ల వర్తింపులు నిర్ణయించుటకు ముందు నిర్ణయించవల్సియుండును.ఉద్యోగి 12 నెలల సంతృప్తికరమైన సర్వీసు చేసినంత కాలము వరకు ,

అతను సంవత్సరిక ఇంక్రిమెంట్లకు అర్హుడే, మరియు వేతనస్కేళ్లు సవరణ ఎప్పుడు జరిగినా, వాటిని కూడా మంజూరుచేయవల్సి యుండుననేది, గుర్తించాలి.కానీ,పిటిషనరు యొక్క హోదా అస్పష్టముగా ఉన్నప్పుడు మరియు అది పరిష్కరించబడితే తప్ప, ఇంక్రిమెంట్ల విడుదల మరియు వేతన నిర్ణయము పరిష్కరించబడవు.అందువలన, ఈ కేసులోని వాస్తవములలో, వేరొక రిట్ పిటిషన్ పిటిషను వేయగల్గుటకు, పేర్కొన్నబడిన రిట్ పిటిషన్ లో వెల్లడించిన ప్రస్తుత సమస్య వేరైనదిగా చెప్పజాలము.

7. ఒక వ్యక్తి ఒకే వ్యాజ్య కారణంపైన వివాదాన్ని విస్తరింపలేదు లేక అదే వ్యాజ్య కారణము నుండి వెలువడు విషయము, ఫలితముగా, అదే కారణం తో ఒక వ్యాజ్యాన్ని ఇంతకు ముందే వేయుట మరియు అది ఈ కోర్టు పరిశీలనలో పెండింగ్ లో ఉండుట జరిగింది.ఒక వివాదము నుండి అన్ని సంబంధిత వివాదములు, అది ఇంతకు ముందు గానే ఒక పెండింగు రిట్ పిటిషనులో ప్రధాన అంశమైనప్పుడు, అదే రిట్ పిటిషనులో మాత్రమే ఎదుర్కొనుట/ ఆందోళన చేయవలెననునది నా పరిశీలించబడిన అభిప్రాయములో నేను ఉన్నాను.పైన గుర్తించినట్లుగా, తన పదవి తగ్గింపు పైన, ఎపిఎటి. ఇచ్చిన నిలుపుదల రీత్యా పిటిషనరు జూనియర్ అసిస్టెంటుగా పని చేయుచున్నాడు. పైన తెల్పిన రెండు రిట్ పిటిషనులోని మొదటి దానిలో వాదాంశము, పదవి తగ్గింపు అంశము నుండి, 2010 నుండి సంవత్సరిక ఇంక్రిమెంట్లు విడుదల కొరకు క్లెయిమ్ మరియు సవరించిన వేతన స్కేలు నిర్ణయము అనునది, ప్రత్యక్షముగా వెలువడును.

8. అందువల్ల, 2010వ సంవత్సరం నుండి వార్షిక ఇంక్రిమెంట్లు ఎప్పటికప్పుడు సవరించిన

పే స్కేళ్లలో వర్తింపజేయాలంటూ దాఖలైన ఈ రిట్ పిటిషన్ ను పరిగణనలోకి తీసుకోలేమని నేను భావిస్తున్నాను మరియు ప్రస్తుత రిట్ పిటిషన్ కొట్టివేయుటకు అర్హమైనది. పైన పేర్కొన్న మొదటి రిట్ పిటిషనులో సరియైన దరఖాస్తును దాఖలు చేయుటకు పిటిషనరు సలహా ఇవ్వబడినట్లయితే, అట్టి స్వేచ్ఛ పిటిషనరుకు ఇవ్వబడినది ఆ ప్రకారంగా రిట్ పిటిషను కొట్టివేయబడినది.పెండింగులో ఉన్న ఇతర పిటిషన్లు ముగించబడినవి.

న్యాయమూర్తి పి. నవీన్ రావు

తేదీః 11.07.2018